# ఘనంగా గణేష్ ఉత్సవాలు

-నిమజ్జన వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా అఘోరా నృత్య ప్రదర్శన





**వేంపల్లె సెప్టెంబరు 14 (కదిలించే వార్త):**

వేంపల్లె పట్టణంలోని గాంధీ రోడ్డులో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. భక్తిశ్రద్ధలతో కొనసాగనున్న ఈ ఉత్సవాల్లో నిమజ్జన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.గణేష్ విగ్రహాన్ని దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగే) విరాళంగా అందజేశారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించేందుకు అమెరికాకు చెందిన ప్రకాష్ కుమార్ ఆర్థిక సహాయం అందించారు. పలువురు దాతలు, భక్తులు ఉత్సవాలకు తమవంతు సహకారం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.నిమజ్జన వేడుకల్లో భాగంగా హర్యానా (ఢిల్లీ) నుంచి ప్రత్యేక కళాకారులను రప్పించి అఘోరా నృత్య ప్రదర్శన నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. నిమజ్జన వేడుకల్లో ఈ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భక్తులు, ప్రజలను అలరించనుందని తెలిపారు. అఘోరా నృత్య ప్రదర్శనకు కుంటుమళ్ల పాండురంగ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నారు. గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఉత్సవాల ఏర్పాట్లను ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు కుంటుమళ్ల పాండురంగ, డక్కా వేణు, డక్కా మహేష్, డక్కా శ్రీకాంత్, డక్కా యువరాజ్, తమటం ప్రకాష్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, శ్రీహరినాథ్, వీరేంద్రనాథ్, హిట్లర్, పవన్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

## పప్పుల వీధిలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**వేంపల్లె సెప్టెంబరు 14 (కదిలించే వార్త):**

వేంపల్లె పట్టణంలోని పప్పుల వీధిలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వెంకటరమణ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో టీడీపీ మాజీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షబ్బీర్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, తెలుగుయువత ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, మహబూబ్ షరీఫ్, తక్కెల షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయకుడి ఆశీస్సులతో వేంపల్లె ప్రజలకు సర్వవిధాలా మేలు కలగాలని కోరుకున్నారు.వినాయక చవితి సందర్భంగా పప్పుల వీధిలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో పప్పుల వీధిలో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## ప్రత్యేక ఆకర్షణగా కురుబ స్ట్రీట్ వినాయకుడు



**కదిలించే వార్త, ధర్మవరం, సెప్టెంబర్ 14:**

వినాయక చవితి సందర్భంగా ధర్మవరం పట్టణంలోని కురుబ స్ట్రీట్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రత్యేక అలంకరణలతో కొలువుదీరిన వినాయకుడిని దర్శించుకునేందుకు భక్తులు తరలివస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశాలు

-సెప్టెంబరు 15తో గడువు ముగింపు.. విద్యార్థులు, ఉద్యోగులు, గృహిణులకు చక్కటి అవకాశం

**వేంపల్లె సెప్టెంబరు 14 (కదిలించే వార్త):**

చదువును మధ్యలో నిలిపివేసిన వారు, ఉద్యోగం చేస్తూనే ఉన్నత విద్యను కొనసాగించాలనుకునే వారు, గృహిణులు డిగ్రీ విద్యను అభ్యసించేందుకు డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అవకాశం కల్పిస్తోంది. వేంపల్లె వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్టడీ సెంటర్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు కొనసాగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ తెలిపారు. ప్రవేశాలకు సెప్టెంబరు 15 ఆఖరు తేదీ అని పేర్కొన్నారు.స్టడీ సెంటర్ ద్వారా బీఏ, బీకాం, బీఎస్సీ, బీ.లిబ్ఐఎస్సీ కోర్సుల్లో ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ లేదా మూడేళ్ల డిప్లొమా పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని, వయసు పరిమితి లేదని వెల్లడించారు.బీఏలో హిస్టరీ--ఎకనామిక్స్--పొలిటికల్ సైన్స్, పొలిటికల్ సైన్స్--సోషియాలజీ--పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ గ్రూపులు అందుబాటులో ఉన్నాయి. బీఎస్సీలో మ్యాథ్స్--ఫిజిక్స్--కెమిస్ట్రీ, మ్యాథ్స్--ఫిజిక్స్--కంప్యూటర్ సైన్స్, బోటనీ--జువాలజీ--కెమిస్ట్రీ గ్రూపులు ఉన్నాయని తెలిపారు. బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్, బీ.లిబ్ఐఎస్సీలో లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.చదువుకోవాలనే ఆసక్తి ఉన్నప్పటికీ వివిధ కారణాలతో ఉన్నత విద్యకు దూరమైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ కోరారు. విద్యార్థులు, ఉద్యోగస్తులు, గృహిణులు తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు ఓపెన్ యూనివర్సిటీ మంచి అవకాశమని తెలిపారు.ప్రవేశాలకు గడువు సమీపిస్తున్నందున ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబరు 15లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 94919 47599, 94940



81882 నంబర్లను సంప్రదించాలని, ఎతీఖశీబ.ఖఎ.అఅ వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు.

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చిలకం మధుసూదన్ రెడ్డి దంపతులు

**కదిలించే వార్త ధర్మవరం, సెప్టెంబర్ 14:**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తన సతీమణితో కలిసి ధర్మవరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొత్తపేటలో సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయినగర్, పార్థసారథి నగర్, శివరాం నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పలు వినాయక విగ్రహాలను దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి ప్రజలందరికీ వినాయక చవితి శు



భాకాంక్షలు తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ



సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# జగ్గంపేటలో పలు వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ







**జగ్గంపేట,సెప్టెంబర్ 14 (కదిలించేవార్త) :**

వినాయక చతుర్థి వేడుకల్లో భాగంగా జగ్గంపేటలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను జగ్గంపేట ఎమ్మెల్యే టీటీడీ బోర్డు సభ్యుడు ,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ దర్శించుకున్నారు.జేవియర్ అపార్ట్మెంట్, పద్మనాభ నగర్, సత్తి సదాశివరెడ్డి విగ్రహం, చెరువుగట్టు, శెట్టిబలిజిపేట, మర్రిమొక్క వీధి, రత్నాలపేట, గొల్లపేట, మార్కెట్ వీధి, మెయిన్ రోడ్డు, జయ హాస్పిటల్, అంబేద్కర్ కాలనీ, టాక్సీ స్టాండ్, మినీ గూడ్స్ వ్యాన్ స్టాండ్, జ్యోతుల కాలనీ, శ్రీరామ్ నగర్, నిలకుండీలపేట తదితర ప్రాంతాల్లోని అన్ని మండపాలను తిరిగి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, విఘ్నాలకు అధిపతి అయిన వినాయకుడి ఆశీస్సులతో జగ్గంపేట నియోజకవర్గ ప్రజలందరి విఘ్నాలు తొలగిపోవాలని ఆకాంక్షించారు. సూపర్ ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని, వినాయకుడి కృపతో మంచి వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో, ప్రాంతం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పాంద్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, సత్తి సదాశివరెడ్డి, ఎస్.ఏ.గఫూర్, వీలా మహేష్, నండ్ల చిరంజీవి, మారిశెట్టి గంగ, నేదురి గణేష్, సాంబత్తుల చంద్రశేఖర్, రిన్ రమణ, కూప్పా తాతారావు, ముక్కా పాలబాబు, వలివెల యేసురాజు, కోదూరి రమేష్, బండారు నాని, హరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య పాలెం గ్రామంలో మహానందీశ్వర ఆలయం వద్ద గణపతి వేడుకలు

-నిర్వహించిన రామయ్య పాలెం యూత్

**గండేపల్లి సెప్టెంబర్ 15;(కదిలించే వార్త)**

గండేపల్లి మండలం రామయ్య పాలెం గ్రామంలో రామయ్య పాలెం యూత్ సమక్షంలో మహానందీశ్వర ఆలయం వద్ద గణపతి పంచరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఉదయం బ్రాహ్మణోత్తములచే మంత్ర ఉత్సరణతో దంపతులిచే ఆదిగణపతి యొక్క పూజా కార్యక్రమం ప్రారంభించి గణపతి వేడుకలు ఘనంగా నిర్వహించారు గణపతి మండపాన్ని రంగురంగుల పూలతో, కాగితాలతో విద్యుత్ దీపాలతో అలంకరణ చేసి ఈ అలంకరణ మధ్యమంలో ఆది గణపతి యొక్క పంచనవరాత్రి విగ్రహ మరియు కలశస్థాపన చేసి అక్కడ దీపారాధన చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఐదు రోజులు ఉదయం సాయంత్రం



బ్రాహ్మణోత్తములచే పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు పిల్లలు, పెద్దలు, భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# వినాయక చవితి వేళ రమణయ్యపేటలో కొలువుదీరిన బాల వినాయకుడు

-భక్తిశ్రద్ధలతో బాల వినాయకుడి ప్రతిష్ఠాపన

-తరలివచ్చిన భక్తులు

**కిర్లంపూడి,సెప్టెంబర్ 14 (కదిలించే వార్త) :**

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం రమణయ్యపేటలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని దొడ్డి మునలయ్య ఇంటి వద్ద బాల వినాయక స్వామివారి మండపాన్ని ఏర్పాటు చేశారు. తీన్మార్ డప్పుల మోతలు,భజన కీర్తనల నడుమ బాల వినాయక స్వామివారి విగ్రహాన్ని భారీ ఊరేగింపుగా మండపం వద్దకు తీసుకొచ్చారు.అనంతరం అర్చకులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని మండపంలో కొలువుదీర్చారు.బాల వినాయక స్వామివారి విగ్రహాన్ని సమర్పించిన దొడ్డి శివశంకర ప్రసాద్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని మండపంలో ప్రతిష్ఠించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వినాయక కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు



చేశారు.పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి బాల వినాయక స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు తూము కుమార్,గుడాల రాంబాబు,చదరం చంటి బాబు,కుర్ల చినబాబు,కాళ్ళ వెంకటేష్,ఆళ్ల బాబులు,చదలవాడ



బాబీ, పెంటకోట నాగబాబు,నైదాన రఘు,పెంటకోట సాయిబాబు,మళ్ళ నాగబాబు,యల్లపు నానాజీ,శరకణం సంతోష్ కుమార్ ,కాళ్ళ పోలారావు తదితరులు మండపానికి విచ్చేసి బాల వినాయక స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# జగ్గంపేట క్రైస్ట్ చర్చి ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచిత భోజన పంపిణి





**జగ్గంపేట సెప్టెంబర్ 14 (కదిలించే వార్త)**

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలంలోని మానవత్వమే నిజమైన దైవారాధన అని చాటుతూ జగ్గంపేట క్రైస్ట్ చర్చి బ్రదర్ కె. అభి ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన నిరుపేదలు, అభాగ్యులకు ఘనంగా ఉచిత భోజన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చర్చి సభ్యులు సమష్టి కృషితో చేపట్టిన ఈ సేవోత్సవంలో ఆకలితో ఉన్న ఎంతోమంది పేదలకు కడుపునిండా ఆహారం అందించారు. ఈ సందర్భంగా బ్రదర్ కె. అభి మాట్లాడుతూ.. ఆకలితో ఉన్నవారికి సహాయం చేయడం ద్వారా దేవుని ప్రేమను చూపగలమని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్ట్ చర్చ్ సంఘ పెద్దలు, సభ్యులు మరియు సేవా కార్యక్రమాల నిర్వాహకులు ఉత్సాహంగా పాల్గొని నిరుపేదలకు స్వయంగా భోజనాలు పంచిపెట్టారు. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ముందుకు వచ్చిన క్రైస్ట్ చర్చి బృందాన్ని స్థానికులు, పలువురు ప్రముఖులు అభినందించారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలు, అభాగ్యులు ఆకలితో అల్లాడకూడదనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కేవలం జగ్గంపేట మండల కేంద్రమే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ఈ సేవలను వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయడం విశేషం. జగ్గంపేట క్రైస్ట్ చర్చి బ్రదర్ కె. అభి ఆధ్వర్యంలో చర్చి సభ్యులు, సంఘ పెద్దలు అందరూ సమష్టిగా కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కేవలం ఆహారాన్ని అందించడమే కాకుండా, వారితో ఆప్యాయంగా మాట్లాడి స్వయంగా భోజనాలు ఇవ్వడం ద్వారా మానవతా విలువలను, దైవ ప్రేమను చాటుకున్నారు. ఇలాంటి సామాజిక సేవలను భవిష్యత్తులోనూ మరింత విస్తృత స్థాయిలో నిరంతరం కొనసాగించడమే తమ లక్ష్యమని నిర్వాహకులు స్పష్టం చేశారు. క్రైస్ట్ చర్చి బృందం చేపట్టిన ఈ మంచి ప్రయత్నాన్ని స్థానిక ప్రజలు, పలువురు ప్రముఖులు అభినందించారు. సమాజంలో ఇలాంటి సేవలు మరింత మందికి స్ఫూర్తినిస్తాయని, అందరూ కలిసికట్టుగా పేదరిక నిర్మూలనకు, ఆకలి కేకలను అరికట్టడానికి, ఆధ్యాత్మిక చింతనలో ముందుకు రావాలని ఆకాంక్షించారు.

# గండేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా వినాయక చవితి వేడుకలు







**-భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్న జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్**

**జగ్గంపేట సెప్టెంబర్ 14 (కదిలించే వార్త)**

జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట,గండేపల్లి గ్రామాలతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, జగ్గంపేట నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు.వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను రమేష్ అభినందించారు.ఆయా ప్రాంతాల్లో ప్రజలు, జనసేన నాయకులు, కార్యకర్తలను ఆత్మీయంగా కలుసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.రమేష్ పలు గ్రామాల్లో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొనడంతో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమం లో గోన శివ, నాలం వెంకన్న, సత్తిబాబు, గరికిపాటి ఉమేష్, పేరాడ ప్రసాద్,దూది శ్రీనివాస్, అక్కరబోయిన రాజు , నేదూరి సతీష్ , బాజిపోయిన వెంకటరమణ, పుర్రె స్వామి , బల్ల నారాయణదాసు, రాయి మురళి , తుపాకుల బాబి, వెన్న దుర్గాప్రసాద్,కొత్తల దుర్గ, జక్కి గణేష్ తదితరులు పాల్గొన్నారు

# విఘ్నేశ్వరా... వర్షాలు సంవృద్ధిగా కురిసి సుభిక్షంగా ఉండేలా చూడు తండ్రి









**-వినాయక చవితి సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకాంక్ష**

**-సప్తగిరి సర్కిల్ వినాయక చౌక్ వద్ద దగ్గుపాటి ప్రత్యేక పూజలు**

**-ఎంపీతో కలిసి ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**-అర్బన్ టీడీపీ కార్యాలయంలో కూడా ఘనంగా వినాయక చవితి వేడకలు**

**-హిందూ సంప్రదాయాలు, ఆధ్యాత్మికత నేటి తరానికి తెలియాలన్నఎమ్మెల్యే**

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 14 :**

విఘ్నేశ్వరుని కృపతో రాష్ట్రంపై ఎల్-నినో ప్రభావం పోయి.. వర్షాలు సంవృద్ధిగా కురవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరుకున్నారు. జిల్లా కేంద్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన సప్తగిరి సర్కిల్ వినాయక చౌక్ వద్ద ఆయన వినాయక చవితి ఉత్సవాలను ప్రారంభించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవాలను ప్రారంభించి.. అక్కడ ఏర్పాటు చేసిన వాటిని పరిశీలించారు. అనంతరం అర్బన్ టీడీపీ కార్యాలయంలో కూడా వినాయక చవితి ఉత్సావాలను ఆయన ప్రారంభించారు. విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. సర్వ విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీస్సులు అనంతపురం నియోజకవర్గ ప్రజలపై, జిల్లా ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఏటా సరికొత్త ప్రయోగాలతో, ఆధ్యాత్మిక ఉట్టిపడేలా ఉత్సవాలను నిర్వహించే సప్తగిరి సర్కిల్ గణేష్ ఉత్సవ కమిటీ ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఏడాది కూడా హిందూ సంప్రదాయాలను, ఆధ్యాత్మిక విషయాలను నేటి తరానికి చాటిచెప్పే విధంగా భారీ స్థాయిలో అద్భుతమైన మండపం ఉందన్నారు. హిందూ సంప్రదాయాలను, ఆధ్యాత్మిక విషయాలు నేటి తరానికి తెలియాలని.. ఆ దిశగా శ్రీ గణేష్ ఉత్సవ సమితి వేడుకలు నిర్వహిస్తోందన్నారు. 44ఏళ్లుగా వారు చేస్తున్న అధ్యాత్మిక కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంపై ఎల్-నినో ప్రభావం తీవ్రంగా ఉందని.. ఈ పరిస్థితులన్నీ విఘ్నేశ్వరుని దయతో తొలగిపోయి వర్షాలు కురవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి కోరుకున్నారు. వినాయకుని ఆశీస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుకున్నారు. అనంతపురం నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# విఘ్నాలు తొలగించి.. ప్రజలకు సుఖసంతోషాలతోఉండాలి









**-అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు**

**-గణనాథుడికి విశేష పూజలు చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబ సభ్యులు**

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 14 :**

అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యాలయ ప్రాంగణంలో మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తోపాటు వారి కుటుంబ సభ్యుల పేర్లపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నాయకులు, కార్యకర్తలకు తీర్థప్రసాదాలను అందజేశారు. వినాయక చవితి సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం తొలగి సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులకు పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. వినాయకుడి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# వినాయకుని సన్నిధిలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ ....







**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 14 :**

పవిత్ర వినాయక చతుర్థి పండుగ సందర్భంగా అనంతపురంలోని కృష్ణ కళా మందిరం ప్రాంగణం లో అనంత రెవెన్యూ ఉద్యోగుల గణపతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలఉత్సవాలకు ముఖ్య అతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్, డిఆర్ఓ మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామకృష్ణారెడ్డి హాజరై మండపం వినాయకుడిని సోమవారం ఉదయం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా తొలుత వేద పండితులు సాంప్రదాయ రీతిలో అతిథులకు ఘన స్వాగతం పలికి ఆశీర్వాదాలు అందించారు. అనంతరం జరిగిన ప్రత్యేక వేడుకల పూజా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి మనిషి ఆధ్యాత్మిక భక్తి భావాలు అలవర్చుకోవాలన్నారు. ఈ వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతో షాలతో ఆయురా రోగ్యాల తో సిరిసంపదలతో సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షిస్తూ వినాయక చతుర్థి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించి, విజయాల చేకూర్చే విఘ్నేశ్వరుడు ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి శ్రేయస్సు నింపాలని దేశం ,రాష్ట్రం, మన అనంతపురం జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, రైతన్నలకు అన్ని విధాల మేలు జరగాలని, దేశ ప్రగతిలో మన రాష్ట్రం అగ్రగామిగా నిలవాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ కోరుకున్నారు. గత నాలుగు సంవత్సరాల కాలంగా రెవెన్యూ ఉద్యోగులు ఈ వేడుకలు నిర్వహించు కోవడం ఎంతో సంతోష కరమైనదన్నారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు జాయింట్ కలెక్టర్ కు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మహబూబ్ బాషా , తాసిల్దార్ లో ఉదయ్ కుమార్ మోహన్ కుమార్ బ్రహ్మయ్య, ఎ. పి.రెవెన్యూ సర్వీస్ సంఘం అధ్యక్షులు ఆర్ .ఎన్. దివాకర్ రావు , రెవెన్యూ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సంఘం నాయకులు సంజీవరెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, రెవెన్యూ క్రెడిట్ సొసైటీ సంజీవ రాయుడు, పునీత్ బాబు నారాయణస్వామి, ముక్తి యర్ ,భరత్ కుమార్, పలువురు రెవెన్యూ ఉద్యోగులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## నీరందక.. బ్రహ్మసముద్రం మిరప పంట తొలగింపు



**కదిలించే వార్త కల్యాణదుర్గం సెప్టెంబర్ 14**

ఎల్నినో ప్రభావంతో సుమారు రెండు నెలల నుంచి చినుకు జాడ లేదు. ఎండలు వేసవిని తలపిస్తున్నాయి. ఒకవైపు పంటలు ఎండుతుండగా మరోవైపు బోరుబావుల్లోని నీటిమట్టం రోజురోజుకీ అడుగంటిపోతున్నాయి. బోర్ల కింద వచ్చే నీటి ఆధారంగా కొందరూ రైతులు ఖరీఫ్‌లో మిరప, టమాటా సాగు చేశారు. బ్రహ్మసముద్రం మండల కేంద్రానికి చెందిన బోయ మదికెర నాయక తనకున్న మూడున్నర ఎకరాల్లో బోరుబావి కింద మిరప సాగు చేశాడు. ఇప్పటి వరకు సుమారు రూ.2లక్షల వరకు పెట్టుబడి పెట్టాడు. విత్తనం వేసిన సమయంలో వచ్చే బోరునీరు ప్రస్తుతం భూగర్భ జలం అడుగంటిపోయి అరకొరగా వస్తున్నాయి. అందుకు తోడుగా 10 రోజుల నుంచి విద్యుత్తు కోతల కారణంగా పంట ఎండిపోయింది. చేసేది లేక పూత దశకు వచ్చిన రెండు ఎకరాల్లోని మిరప పంటను ఆదివారం సాయంత్రం ట్రాక్టర్ రోటవేటర్ సహాయంతో పూర్తిగా దున్నేశాడు. పంటలు సాగు కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం కనిపించడం లేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ధర్మవరం పర్యటన వివరాలు



**ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 14 :**

ఉదయం 11:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటారు. మధ్యాహ్నం 2:00 గంటలకు ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించనున్నారు. సాయంత్రం 5:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని అన్ని గణేష మండపాలను సందర్శించనున్నారు.సెప్టెంబర్ 16 (బుధవారం):- 16వ తేదీన మంత్రి గారి పుట్టినరోజు సందర్భంగా వారు ఉదయం 10:00 గంటల నుండి ప్రజలకు, ఎన్డీఏ కూటమి నాయకులకు, ఎన్డీఏ కార్యకర్తలకు, ఆయన అభిమానులకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. మధ్యాహ్నం 12:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని ఆర్డీటీ మైదానంలో నిర్వహిస్తున్న అటల్ బిహారీ వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-3 ఫైనల్స్ లో పాల్గొని వీక్షించి విజేతలకు బహుమతులు అందిస్తారు.

**వినాయక చవితి పర్వదినం సందర్భంగా హైదరాబాద్‌లోని చారిత్రక విశిష్టత కలిగిన సుప్రసిద్ధ ఖైరతాబాద్ మహా గణపతిని భక్తిశ్రద్ధలతో పూజలు జరిపించి దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ సెక్రెటరీ బాణా నాగేశ్వర్ రెడ్డి**





**హైదరాబాద్, కదిలించే వార్త, సెప్టెంబర్ 14 :**

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని చారిత్రక విశిష్టత కలిగిన సుప్రసిద్ధ ఖైరతాబాద్ మహా గణపతి మండపానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ సెక్రెటరీ, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి ముందుగా గణేష్ ఉత్సవ కమిటీ సహకారంతో 65 అడుగుల పంచముఖ వినాయకునికి అర్చకులు వారితో పూజలు జరిపించి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను సేకరించి కమిటీ వారు శేష వస్త్రం అందజేశారు ఆయన రెండు తెలుగు రాష్ట్రాలకు ఆ విఘ్నేశ్వరుడి దివ్య ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లోని కష్టాలు, విఘ్నాలు తొలగిపోయి... అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నానని తెలిపారు

## మట్టి గణపతి తోనే పర్యావరణ పరిరక్షణ

**-జిల్లా కలెక్టర్ బంగ్లాలో వినాయక చవితి పూజలు**



**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్,14:**

వినాయక చవితి పండగను పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ బంగ్లాలో శాస్త్రోక్తంగా వినాయక చవితి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణను కాపాడాలనే ఉన్నతాశయంతో మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహానికే ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అందించారు.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ విఘ్నేశ్వరునికి ప్రత్యేక అర్చనలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించి, జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్య ఐశ్వర్యాలతో విలసిల్లాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (PoP) విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమవుతాయని, అందువల్ల భక్తులందరూ పర్యావరణహితమైన మట్టి వినాయకులను మాత్రమే పూజించాలని పిలుపునిచ్చారు.సమాజంలో పర్యావరణ స్పృహను పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. పూజా కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.